# అనుభూతి

ఉలాపు బాలకేశవులు

ఆ రోజు-

సరిగ్గా సాయంత్రం నాలుగంటల సమయాన రెండు నిమిషాలకు నాంపల్లి స్టాప్‌లో బస్ కోసం వెయిట్ చేస్తున్న ప్రసాద్‌కు ఆ ప్రక్కనే నిలబడి మాట్లాడుకుంటున్న కాలేజీ గరల్స్ మాటలు వినబడ్డాయి. గతవారం వీక్లీలో వచ్చిన ఫలానా కథని గురించి చర్చించుకుంటున్నారు వాళ్ళు. వారి సంభాషణ కుతూహలంగా విన్నాడు ప్రసాద్. సన్నగా మెరుపు తీగలావున్న అమ్మాయికి ఆ కథ ఎక్స్‌లెంట్‌గా వుందట. మిగతా ఇద్దరికి ఆ కథ చెత్తగా వుందట. కథ ఎక్స్‌లెంట్‌గావున్న అమ్మాయి వేపు ప్రసాద్ ఒక్కక్షణం పరీక్షగా చూశాడు. లక్షల ఆస్తిని కాదని పేదవాడిని చేసుకున్న యువతి కథే అది

కాసేపు తటపటాయించి చివరకు ఉత్సాహంగా వారిదగ్గరకెళ్ళి నా పేరు ప్రసాద్ అన్నాడు ఎటో చూస్తూ-

"చాలా బావుంది" అంది పిల్లికళ్ళ అమ్మాయి.

"అయితే ఏమిటంటా" అని ప్రశ్నించింది కీచుగొంతమ్మాయి.

ఏమీ అర్థంకాక అయోమయంగాచూసింది మెరుపుతీగ.

"ఆ వీక్లీలో మీరనుకుంటున్న కథరాసింది నేనే"

ఈ మొహానికి తోడు కథలు రాయటం కూడానా" అన్నట్లు చూశారు పిల్లికళ్ళు. కీచుగొంతు అమ్మాయిలు.

నిజంగానా! కళ్ళలో ఆశ్చర్యం తొంగి చూస్తుండగా అడిగింది మెరుపుతీగ.

అమ్మాయిలతో మాట్లాడటానికి ఇదోకొత్త రకం నాటకం. పెదవి విరుస్తూ అంది కీచుగొంతు.

ప్రసాద్‌కు ఒళ్ళు మండింది. కోపంగా కీచుగొంతువేపుచూస్తూ జేబులో వున్న ఎం.ఓ కూపన్ తీసి చూపించాడు.

ఫలానా తేదీ వారపత్రికలో ప్రచురితమైన కథకు పారితోషికం అని వుంది కూపన్‌లో.

మెరుపుతీగ ముఖంలో సంతోషం గంతులేసింది. ఉత్సాహం ఉరకలువేసింది. కళ్ళలో మెరుపు మెరిసింది.

రచయిత ప్రసాద్ మీరేనా! చాలా ఆనందంగా వుంది. ఏదో చెప్పలేని అనుభూతి. మీరు వుండేది హైదరాబాదేనా అని ప్రశ్నించింది.

ఆమె ఆనందానికి ప్రసాద్ ఉక్కిరిబిక్కిరయ్యాడు.

"అవునండీ. ఎ.జి. ఆఫీసులో పనిచేస్తున్నాను.

నేను మీ కథల్ని బాగా లైక్ చేస్తాను. కథలో కొత్తదనం, పాత్రలో వైవిధ్యం. శైలిలో నూతనత్వం మీ కథల్లో ప్రత్యేకతలు వీక్లీలో మీ పేరు కనిపిస్తే ముందుగా ఆ కథ చదివిగాని మిగతా పేజీలు చూసేది. తెలుగులో వున్న కొద్దిమంది గొప్ప రచయితల్లో మీరొకరు. చాలాసార్లు మీకు ఉత్తరం రాసి పరిచయం చేసుకుందామనిపించింది. కాని ఉత్తరాలు రాయాలంటే మహాబద్ధకం నాకు. అందుకే రాయలేదు.

పరిసరాల్ని మర్చిపోయి సంతోషంతో బాగా ఎక్సైటయి మాట్లాడుతుంది మెరుపుతీగ. ఆ మాటలు వింటూ గర్వంతో పొంగిపోతున్నాడు ప్రసాద్.

పిల్లికళ్ళు, కీచుగొంతు మెరుపుతీగ భుజం తట్టి. ఏమిటీ ప్లాటుఫాంలెక్చర్. అని అన్నారు సన్నగా.

....మీ అభిమానానికి చాలా థాంక్సండీ.... అన్నాడు ప్రసాద్.

"నా పేరు సుజాత. ఇది మా ఇంటి అడ్రస్. సండే ఈవినింగ్ రండి. ఎదురు చూస్తుంటా. మీతో చాలా మాట్లాడాలి" అంటూ వానిటీ బాగ్‌లోనుండి విజిటింగ్ కార్డు అందించింది మెరుపుతీగ ...నో....సుజాత.

అలా మొదలయింది సుజాత-ప్రసాద్‌ల పరిచయం.

❊ ❊ ❊



ఆదివారం సాయంత్రం సుజాత వాళ్ళింటికి వెళ్ళాడు ప్రసాద్. అతని కోసమే ఎదురు చూస్తున్నట్టు వీధి గుమ్మంలో నిలబడి వుంది సుజాత. చిరునవ్వుతో ఆహ్వానించి లోనికి దారితీసింది. ప్రసాద్ ఆమెను అనుసరించాడు లాన్‌లో వేసున్న ఫేముకుర్చీల్లో కూర్చున్నారు ఇద్దరూ.

ప్రసాద్ గతంలో వ్రాసిన కథల గురించి, ఏ కథ ఎక్కడ గొప్పగా వున్నదీ ఆ కథలు తనకు నచ్చిన కారణాలను ఏకధాటిగా చెప్పుకు పోతుంది సుజాత. కొన్ని కథలను కొద్దిగా మార్చివుంటే యింకా మంచి ఎఫెక్ట్‌వచ్చివుండే దని ఆ మార్పులను సూచించింది. ఆమె మాటలు వింటున్న ప్రసాద్‌కు ఒళ్ళంతా పులకింతగా, మనసంతా గిలిగింతగా వుంది. ఆమె పొగడ్తలకు మధురానుభూతిలో తేలి పోతున్నాడు. ఆమె జ్ఞాపకశక్తిని కొనియాడాడు ఆమె విమర్శనా దృష్టిని మెచ్చుకున్నాడు.

❊ ❊ ❊

సుజాత లేచివెళ్ళి కాఫీ తెచ్చిచ్చింది. ఆమె చూపుల్లో పండిన అభిమానానికి పొంగి పోయాడు ప్రసాద్. అతని రచనలమీద సుజాత చూపుతున్న ఆసక్తికి గర్వపడ్డాడు.

లోకం చీకటి దుప్పటిని కప్పుకునే వేళ ప్రసాద్ సుజాత దగ్గర వీడ్కోలు పుచ్చుకున్నాడు.

ప్రతి ఆదివారం సాయంత్రం ప్రసాద్ సుజాత వాళ్ళింటికి వెళ్లేవాడు. చీకటిపడేవరకు నేడు వస్తున్న కథల గురించీ, పత్రికలగురించీ చర్చించుకునేవాళ్ళు. కథకుల దృక్పథం మారాలని, సమాజ వికాసానికి పనికొచ్చే రచనలే రచయితలు చేయాలని సుజాత చెప్పినపుడు ప్రసాద్ ఆమెతో ఏకీభవించేవాడు. కొత్తగా వ్రాసిన కథలు ముందుగా సుజాతకు చదివి వినిపించేవాడు. ఆమె ఏమైనా మార్పులు సూచిస్తే అలా మార్చేవాడు కథను. సుజాత బాగ లేదన్న రెండు, మూడు కథలనుచించివడే శాడు. పత్రికల నుండి కథల ప్రచురణను అంగీకరించినట్లు వుత్తరాలు వస్తే వాటిని ముందుగా సుజాతకు చూపేవాడు. అచ్చయిన కథలను ఆమెకు ప్రత్యేకంగా చూపి కథలను సుజాత మెచ్చుకుంటుంటే అతని హృదయం పరవశించేది. సుజాత అతన్ని పొగుడుతుంటే మనసు ఆనందంతో పల్లవించేది.

❊ ❊ ❊

ప్రసాద్ సుజాతల పరిచయమై ఆరునెల లయింది. మేనేజర్ మరో చోటుకి బదిలీ అవుతున్న సందర్భంగా ఆదివారం సాయంత్రం ఆయనకు వీడ్కోలు పార్టీ ఏర్పాటు చేశారు ఏ.జి. ఆఫీసులో ఆ ఫంక్షన్‌కు ప్రసాద్ కూడా అటెండయ్యాడు. పార్టీ పూర్తయే



## పెళ్ళి చెడిందా!

తమ ప్రేమ పారాయణంతో విపరీతమైన సంచలనాన్ని సృష్టించి, పెళ్ళి వరకూ వచ్చిన వినోద్ ఖన్నా, అమృతా సింగ్‌ల వ్యవహారం మళ్ళీ మొదటి కొచ్చిందంటున్నారు. ఇప్పటి వరకూ కిందా మీదాపడి వార్తలకెక్కిన ఈ జంట పెళ్ళి డిసెంబర్ నెలాఖరులో జరగాల్సింది. అయితే తమ పెళ్ళి వాయిదాపడిందని అమృతా ఒకపార్టీలో ప్రకటించిదట.

—ఏ

టప్పటికి రాత్రి ఎనిమిదయింది. రూంకి చేరి పడుకున్నాడేగానీ ఎంతకీ నిద్రపట్టలేదు. సుజాత గుర్తుకు రాసాగింది. తన తదలిని అభిమానించే వేలాదిపాఠకుల్లో సుజాత ఒకతి. ఆమెను చూడాలన్న ఆమెను చూడాలన్న తాపత్రయం. ఆ రోజు కలిసి మాట్లాడలేదన్న వెలితి అతని మనసుని సలిపేశాయ్. భారంగా తెల్లవారింది. ఆఫీసుకి వెళ్ళాడుగానీ ఏ పనీ చేయాలనిపించలేదు. చాలా బద్ధకంగా వుంది. గడియ గడియకు గడియారంవంక చూడసాగాడు. ఆ రోజు మొదటిసారిగా ప్రసాద్ గ్రహించాడు-సుజాతను తాను ప్రేమిస్తున్నట్టు ఆ ఆలోచనతో అతని మనసు కుదుటపడింది. సుజాతకు తానంటే తగని అభిమానం అంతకు మించిన గౌరవం. ఆమెను జీవిత భాగస్వామిగా చేసుకోవాలని అతని హృదయం ఆరాటపడసాగింది. ఈ విషయం ఆమెకు వెల్లడించాలని మనసు తహతహలాడింది.

సాయంత్రం ఐదయింది. ఆఫీసునుంచి నేరుగా సుజాత వాళ్ళింటికి వెళ్ళాడు ప్రసాద్ ఏ కథన్నా ప్రచురణకి అంగీకరించినట్లు వుత్తరంవచ్చిందా నరుగెత్తుకుంటూ వచ్చాను. అంది కూర్చోమని కుర్చీ చూపుతూ. సంతోషంగా మెత్తగా నవ్వుతూ కుర్చీలో కూర్చున్నాడు ప్రసాద్. "కాఫీ తెస్తానంటూ లోనికి పోయింది సుజాత.

ఎలాగయినా ఈ రోజు తన మనసులోని మాటను సుజాతకు చెప్పేయాలి. ఎలా చెబితే అందంగా, ఆకర్షణీయంగా వుంటుందో ఆలోచిస్తున్నాడు ప్రసాద్. "ఎందుకో ఈ పరాకు" అంది కాఫీ కప్పుతో వచ్చిన సుజాత పరధ్యానంగావున్న ప్రసాద్‌ని చూసి. ఏంలేదు అన్నాడు ఆమె ముఖంలోకి చూస్తూ. సుజాతలో క్రొత్త సౌందర్యం కనుపించింది ప్రసాద్‌కి. కప్పును అందుకొని కాఫీ త్రాగాడు.

"సుజా! నిన్నొకమాట అడగాలనుకుంటున్నా" ఆమె కనురెప్పల వైపు చూస్తూ అన్నాడు ప్రసాద్.

ఆమె మెత్తగా నవ్వింది. అలాగే అంది.

....బాగా ఆలోచించిన మీదట నీవు నా భాగస్వామివయితే నా జీవితానికి పరిపూర్ణత ఏర్పడుతుందనిపిస్తుంది. అదీగాక నా మనసులో నీమీద ప్రేమవున్నట్టు ఈరోజే గ్రహించాను. నేలకేసి చూస్తూ అన్నాడు ప్రసాద్.

సుజాత ఒక్క క్షణం నివ్వెరపోయింది. మరుక్షణంలోనే తెప్పరిల్లింది. నాలుకతో పెదాల్ని తడిచేసుకొంది. గొంతు పెగల్చుకొని.

"ప్రసాద్‌గారూ! నా ప్రవర్తన మీ మనసులో ఆ అభిప్రాయం ఏర్పడడానికి దోహదమైతే మన్నించండి. మీరు గొప్ప రచయితలు. మంచి కథలు వ్రాస్తారు. రచనలో మీకున్న ప్రతిభకు ముగ్ధురాలనై రచయితగా మిమ్మల్ని ఆరాధిస్తున్నాను గొప్ప రచయితగా మిమ్మల్ని గౌరవిస్తున్నా. ఇది నా వ్యక్తిగత విషయం.

"పోతే....పెళ్ళి. మీకూ నాకూ మధ్య అంతస్తుల అగాధం చాలా లోతుగా వుంది. ఇద్దరిమధ్యా అడ్డుగోడలు చాలా ఎత్తుగా ఉన్నాయ్. మీరు యు.డి.సి వెనక ఆస్తి అంతగాలేదు, మానాన్న కొన్ని లక్షలకు అధిపతి. తన ఏకైక కుమార్తెను మధ్యతరగతి మనిషికిచ్చి పెళ్ళిచేసే విశాల హృదయం ఆయనకు లేదు. ఆయన్ని ఆయనకున్న ఆస్తిని కాదని మీతో వచ్చేయటానికి-ఇది మీరు వ్రాసే కథకాదు. జీవితం, కథల్లో జరిగినట్లు జీవితంలో జరుగుతాయని అనుకోవటం మన భ్రమ మాత్రమే. డబ్బులో, దానితో వాటిల్లె సుఖాల్లో పెరిగిన ఏ పిల్లా దూరమవదు కథల్లోలా.

"క్షమించండి. మంచి స్నేహితులుగా మీరెప్పుడూ నా మనసులో దోటుంటుంది."

ఆ మాటలు వింటున్న ప్రసాద్‌కి ముచ్చెమటలు పోశాయి. అగాధంలో కూరుకు పోతున్నట్లు ఫీలయ్యాడు. తల దిమ్మెక్కింది.

"వస్తా అని సమాధానం కోసం ఆగకుండా చరచరానడుచుకుంటూ బయటపడ్డాడు ప్రసాద్. అతని కథల్ని మాత్రం అడపా దడపా పత్రికల్లో పడినప్పుడల్లా చదువుతుంది సుజాత. అది వరకు లాగానే మెచ్చుకుంటుంది. ఆరాధిస్తుంది.

●